సూర్య
నేటి దినపత్రిక
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
బుధవారం | 24 | జనవరి | 2024 | పేజీలు : 10



## పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

4 లో

# ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 23, మేజర్ న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్య సేవల కోసం వచ్చే ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య

మిగతా 2లో..

## మహా జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రావద్దు

### ఏర్పాట్లును త్వరితగతిన పూర్తి చేయాలి

### గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ డా.ఎ.శరత్

తాడ్వాయి జనవరి23 మేజర్‌న్యూస్ సూర్య : మేడారం మహా జాతరలో భక్తుల సౌకర్యార్థం చేపట్టిన పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ డా.ఎ.శరత్ అన్నారు. మంగళవారం గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ డా. ఎ. శరత్, డైరెక్టర్ ఇ. వెంకట్ నర్సింహా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో

మిగతా 2లో..

# ఆలయ నిర్మాణంపై రాజకీయమా



- రౌడీ షీటర్‌కు ఎమ్మెల్యే అండగా నిలవడం దారుణం
- చందాల రూపంలో వచ్చిన నిధులు మొత్తం రూ. 97 లక్షలు మాత్రమే
- డిఎంఎఫ్‌టి నిదుల ద్వారా వెచ్చించినవి రూ. 1.50 కోట్లు
- ఆలయ నిర్మాణాన వ్యయం రూ. 7.80 కోట్లు
- వెంకటేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ పేరుతోనే రిజిస్ట్రేషన్
- ఈ విషయం కూడా ఎమ్మెల్యే సత్యనారాయణ రావుకు తెలియదా
- విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు

10 లో


# అక్రమ నిర్మాణాలపై బల్దియా కొరడా



- నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వర్ణం షాపింగ్ మాల్ ఆక్రమణల తొలగింపు
- ఆక్రమణలను ఉపేక్షించేది లేదన్న కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా
- నగరంలో సెల్లార్, డివియేషన్, రోడ్డు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు స్వతహాగా తొలగించుకోవాలి

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య)అక్రమ నిర్మాణాలపై బల్దియా కొరడా ఝులిపించింది. వరంగల్ చౌరస్తా ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేసిన వర్ణం షాపింగ్ మాల్ నిర్మాణాలను బల్దియా కు చెందిన టౌన్ ప్లానింగ్,డి

మిగతా 2లో..




# అక్రమ నిర్మాణాలపై బల్దియా కొరడా

మొదటి పేజీ తరువాయి..

ఆర్ ఎఫ్ సిబ్బంది పోలీస్ వారి సహాకారం తో సిటీ ప్లానర్ వెంకన్న నేతృత్వం లో తొలగించడం జరిగిందని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ బల్దియావ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు బిల్డర్లు అపార్ట్మెంట్ నిర్మాణదారులు నిబంధనల మేరకు అనుమతులు తీసుకోవాలని ధ్రువీకరించిన నక్ష (ప్లాన్) ప్రకారం నిర్మాణాలు చేసుకోవాలని నగరంలో చాలావరకు అపార్ట్మెంట్ సిల్ట్ ఫోర్ ప్లస్ అనుమతులు పొంది అక్రమ నిర్మాణాలు చేస్తున్నట్లు తమ దృష్టి కి వచ్చిందని, సిల్ట్, సెల్లార్ అనుమతులు అనేవి కేవలం పార్కింగ్ కోసం మాత్రమే అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని, అక్రమంగా నిబంధనలు పాటించని వరంగల్ చౌరస్తాలో గల వర్ణం షాపింగ్ మాల్ యాజమాన్యం బిల్డింగ్ నిర్మాణానికి సిల్ట్ ఫోర్ ప్లస్ అనుమతులు పొంది దానిని కమర్షియల్ అవసరాలకు వినియోగించడమే కాకుండా రోడ్డు వైపు ఉన్న ప్రాంతాన్ని కబ్జా చేసి వాడుకోవడం జరిగిందని, వారు నిర్మించిన సెల్లార్ నిర్మాణానికి అనుమతి లేదని, ఆక్యుపెన్సి సర్టిఫికెట్ పొందకుండా ఆక్రమణలు చేపట్టారని, పూర్తిస్థాయిలో అనుమతి తీసుకోలేని కారణంగా తొలగించడం జరిగిందని అన్నారు. విద్యుత్ కనెక్షన్ ను తొలగించాల్సింది గా ఎన్ పి డి సి ఎల్ వారికి లేఖ రాయడం జరిగిందని, ఆక్రమణ నిర్మాణాల గురించి ఇప్పటివరకు సదరు యాజమాన్యానికి పలుమార్లు నోటీసులు అందజేసినప్పటికీ రాతపూర్వకంగా ఏలాంటి స్పందన లేకపోవడం వల్ల సిల్ట్ పోర్షన్ పార్కింగ్ గోడలు,రోడ్డు ను ఆక్రమించిన ఏరియా లో గల నిర్మాణాలను తొలగించడం జరిగిందని,3 రోజుల్లో నిబంధనల మేరకు పునః నిర్మాణం జరిగేలా చూడాలని ఆదేశించడం జరిగిందని, గ్రేటర్ పరిధిలో ప్రధానం గా మడికొండ, హన్మకొండ, కాశిబుగ్గ,నక్కల గుట్ట,కే యు సి జంక్షన్,కరీంనగర్ రోడ్ తదితర ప్రాంతాల్లో ఆక్రమణలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వారం లోగా అట్టి నిర్మాణాలకు సంబందించిన సవరణలు చేపట్టాలని లేకుంటే బల్దియా తరపున కటిన చర్యలు చేపడతామని కమీషనర్ తెలిపారు.మంగళ వారం ఉదయం వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ వరకు చేపట్టిన ఆక్రమణ ల తొలగింపు ప్రత్యేక డ్రైవ్ లో ర్యాంప్ ల ఆక్రమణలు తొలగించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా హన్మకొండ జాలేశ్వరాలయం ప్రక్కన ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని తొలగించారు.ఈ కార్యక్రమంలో బల్దియా కు చెందిన టౌన్ ప్లానింగ్,డి ఆర్ ఎఫ్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలి

మొదటి పేజీ తరువాయి..

కేంద్రానికి సంబంధించిన రికార్డులను, మెడికల్ స్టోర్ , ప్రసవాల గది, పేషెంట్ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది వివరాలతో పాటు మాతు శిశు సంర క్షణ కార్యక్రమాలు, ఆరోగ్య కేంద్రానికి ఎంత మంది వస్తున్నారని వివరాలను వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు చుట్టు పక్కల పరిసరాలను పరశు భ్రంగా ఉంచాలని స్థానిక వైద్యులకు, సిబ్బందికి సూచించారు. మందుల గడువు తేది ని గమనించి ఇవ్వాలన్నారు. కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థితి గతుల పై నివేదికను అందచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావును కలెక్టర్ ఆదేశించారు. పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించేలా చర్యలు చేపట్టాలి పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలని హనుమ





కొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ అన్నారు. మంగళవారం కాజిపేట మండలం కడిపికొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ పాఠశాల విద్యార్థులకు స్లిప్పు టెస్టులు నిర్వ హించగా విద్యార్థుల మార్కుల ప్రగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు పూర్తి స్థాయిలో సన్నద్ధమయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి తనకు తానే సొంతంగా చదివి ఉత్తమ మార్కులు సాధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై, స్థానిక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహా జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రావద్దు


మొదటి పేజీ తరువాయి..

కలిసి మేడారంలో చేపడుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వన దేవతలను దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న మంచే నుండి క్యూ లైన్ ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం మేడారం లోని సమక్క భవనం (ఆదివాసీ భవనం) అధికారులతో సమీక్షలో సెక్రటరీ మాట్లాడుతూ, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పూర్తయిన పనులు భక్తులు అధికంగా ఇప్పటినుండే వస్తున్నందున అందుబాటు లోకి తేవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యం, త్రాగునీటి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి తెలియజేసే టట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు,ఫ్లడ్ లైట్లు, త్రాగునీరు, టాయిలెట్ తదితర అన్ని చర్యలు చేపట్టాలన్నారు.పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు. భక్తులకు చేపడుతున్న సౌకర్యాల కల్పనలో రాజీపడవద్దని, ప్రతి అంశంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. స్టాళ్ళ వద్ద డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని,పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పనులలో వేగం పెంచి చక్కగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, జాతరను విజయవంతం చేయాలన్నారు. సివిల్ పనులు మరో ఏడు రోజుల్లో పూర్తి కానున్నట్లు, రద్దీ నిర్వాహణ పై దృష్టి పెట్టాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల్లో ఫ్లడ్ లైట్లు, బ్యాటరీ ట్యాప్లు తదితర మౌలిక వసతులు కల్పించాలని,విఐపి, వివిఐపి పార్కింగ్ కేంద్రం మధ్య రోడ్ ను చదును చేయాలన్నారు. ప్రతి కేంద్రానికి ఒక మంచి పేరుతో సైన్ బోర్డ్,గేట్, ఎన్ని కార్లు పార్కింగ్ చేయొచ్చు వివరాలు ప్రదర్శించాలని అన్నారు. జంపన్నవాగులో లోతున్న ప్రాంతాలు గుర్తించి ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక లెవలింగ్ సక్రమంగా చేయాలని అన్నారు. అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవలని అత్యవసర వైద్యం కొరకు వీలయినంత ఎక్కువ





సంఖ్యలో మినీ అంబులెన్స్ సిద్దంగా ఉంచాలన్నారు. దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులకు జాతర మధుర జ్ఞాపకంగా ఉండాలన్నారు. డైరెక్టర్ మాట్లాడుతూ ఎవరికి కేటాయించిన విధులు వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. బారికెటింగ్ ఏర్పాటు లో పోలీస్ శాఖ తో సమన్వయం చేసుకోవాలన్నారు. భక్తులకు సౌకర్యార్థం ప్రతిచోటా సైన్ బోర్డులు, సలహాలు, సూచనలు ఇచ్చి, అధికారులు ఒక టీమ్ లా పనిచేసి, జాతరను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశం లో ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పి.ఓ అంకిత్, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి. వేణు గోపాల్, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఓ ఎస్ డి అశోక్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, డిపిఓ వెంకయ్య, డిఎంహెచ్వో అప్పయ్య తహశీల్దార్లు, రవీందర్ ఎంపి డి ఓ లు, ఎంపి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుకు కట్టుబడి ఉన్నాం



## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు లో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ నర్సంపేట డివిజన్ పరిధిలోని ఉద్యోగ ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగులు సిపిఎస్ రద్దు విషయమై వినతి పత్రం సమర్పించగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సిపిఎస్ విధానం ఉద్యోగులకు చాలా నష్టదాయకమని ఉద్యోగుల సొమ్ము కార్పోరేట్ కంపెనీలకు ధారా దత్తం చేయడం అన్యాయమని ఆ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు కూడా వినియోగించుకోవచ్చని తెలియజేశారు.కాంగ్రెస్ గతంలో రాజస్థాన్, ఛత్తీస్గఢ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసిందని ఇక్కడ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టామని అదేవిధంగా మొదటి అసెంబ్లీ సమావేశాల్లోను ప్రస్తావించామని తెలిపారు. వ్యక్తిగతంగా నేను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల వెంట సదా ఉంటామని ప్రభుత్వం కూడా త్వరలోనే సిపిఎస్ రద్దు పట్ల సానుకూల నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సోనబోయిన రవిచంద్ర, నర్సంపేట మండల అధ్యక్షులు పాత శాంప్రసాద్, కోశాధికారి గోపాలరావు, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బానోతు వెంకన్న, ఖానాపురం మండల అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి పూనేం సురేందర్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి బానోతు నరసింహ, జిల్లా బాధ్యులు మనుకొండ రమేష్, బానోతు స్వామి, బానోతు రాజు, నాంపల్లి రాజశేఖర్, గూడూరు మండల బాధ్యులు పోశాల చంద్రమౌళి, ప్రవీణ్, మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ గుగులోత్ శేఖర్, వంగ సంతోష్, రాజేందర్, రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు, వీరబాబు, 317 జీఓ బాధితుల సంఘం రాష్ట్ర బాధ్యులు గొడిశాల చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరం



## మామునూర్ ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూ (సూర్య): విద్యతోపాటు క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరంమ ని ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ పట్టణంలోని మామునూర్ లోని ఫోర్త్ బెటాలియన్ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక ఎదుగుదలకు తోడ్పడతాయని ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణవేణి పాఠశాలల మేనేజింగ్ డైరెక్టర్ వ ట్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ ఏర్పడుతుందని, అంతర్జాతీయ క్రీడాకారులను స్ఫూర్తి గాతీసుకొని క్రీడల్లో నైపుణ్యాన్ని సంపాదించుకోవాలన్నారు. క్రీడలకు కూడా ప్రాముఖ్యత కల్పించినప్పుడే విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని, దీంతో విద్యార్థులు విద్యలో రాణించగలుగుతారన్నారు .ఈ కార్యక్రమంలో కృష్ణవేణి స్కూల్స్ ఏవో వి.సురేందర్ అసిస్టెంట్ కమాండర్స్ శ్రీనివాస్, రాంబాబు రిటైర్డ్ పోలీస్ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ జోగి రెడ్డి కృష్ణవేణి స్కూల్ వరంగల్ ప్రిన్సిపాల్ కళ్యాణ్ రామ్ మామునూరు బ్రాంచ్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ కాజీపేట బ్రాంచ్ ప్రిన్సిపాల్ శిరీష గోపాలపురం బ్రాంచ్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సందాని

భూపాలపల్లి టౌన్ జనవరి 23 మేజర్ న్యూస్ సూర్య: ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా రవాణా శాఖ అధికారి ముహమ్మద్ సందాని అన్నారు. మంగళవారం 2024 రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో టీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గండ్ర దంపతులను సన్మానించిన ఎంపీపీ విజేందర్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి దంపతులను చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్ సన్మానించారు. జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు పాదయాత్ర నిర్వహించుకుంటూ వెళుతుండగా మండల కేంద్రంలోని ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో బసచేశారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి, వెంకటరమణారెడ్డి దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, ఎంపీడీవో ఈగల భారతి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, స్థానిక సర్పంచ్ కుండె మల్లయ్య, ఏపీఎం ముక్కెర ఈశ్వర్, ఏపీఓ అరుణ, మండల పరిషత్ సూపరిండెంట్ దయాకర్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, ఉపాధి హామీ ఈసీ కిషోర్, పుప్పాల రజిత, జూనియర్ అసిస్టెంట్ సమ్మయ్య, టైపిస్టు రజిత, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా ఆర్థిక సహాయం



జనగామ ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య ):జనగామ పట్టణ కేంద్రంలోని 30వార్డ్ లో గుండెపోటుతో బిఆర్ఎస్ కార్యకర్త సోమారపు ఉపేందర్ (32) మృతి చెందారు..విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు,

# పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



భూపాలపల్లి టౌన్ జనవరి 23 మేజర్ న్యూస్ సూర్య: 2020 నవంబర్ 1, నాటికి డిగ్రి ఉత్తీర్ణత సాధించిన పట్టభద్రులు అర్హులని వారి వెంటనే తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూగతంలో పట్టభద్ర ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకున్నప్పటికి తిరిగి మరల నమోదు చేసుకోవాలని జిల్లాలోని పట్టభద్రులు, విద్యార్థిని, విద్యార్థులు, వివిధ ప్రభత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఫిబ్రవరి 6లోగా ఫారం18ద్వారా (ఆన్ లైన్)లేదా సంబంధిత తహసిల్దార్ కార్యాలయాలలో ధరకా స్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్ అప్లికేషన్స్ కొసం వెబ్సైట్ http:// ceotserms2. telangana .gov.in/mlc/form 18.aspx ద్వారా నమో దు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికలకు జిల్లా లోని పట్టభద్రులు సుమారు 15000 మంది ఉండగా ఇప్పటి వరకు కేవలం 2500 మాత్రమే నమోదు చేసుకోవడం జరిగిందని ఫిబ్రవరి 6వ తేదీ లోగా జిల్లాలోని పట్టభద్రులు, విద్యార్థిని, విద్యార్థులు, వివిధ ప్రభత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న పట్టభద్రులైన ఉద్యోగులు, అధికారులు సిబ్బంది అందరూ సకాలం లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



## ఈఎస్ఎంఎస్ యాప్ పై జిల్లా ఎన్నికల నోడల్ అధికారులకు శిక్షణ

### కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో వీడియో కాన్ఫరెన్స్

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): ఈఎస్ఎంఎస్(ఎలక్షన్ సీజర్ మేనేజ్ మెంట్ సిస్టం,యాప్ పై కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దక్షిణాది రాష్ట్రాల చీఫ్ ఎలక్షన్ కమిషనర్ లు, ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, నోడల్ అధికారులకు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం అధికారి సంతోష్ ప్రతారియా గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈఎస్ఎంఎస్ యాప్ డౌన్లోడ్, లాగిన్ అయ్యే విధానం పై వివరించారు.ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే సామగ్రిని పట్టుకొని ఆ వివరాలు ఈఎస్ఎంఎస్ యాప్ లో అప్లోడ్ చేసే విధానం, వాహనాలను తనిఖీ చేసే పద్ధతిపై జిల్లాలోని ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలెన్స్ స్టాటిస్టికల్ టీమ్( ఎఫ్ఎస్/ ఎస్ఎస్ టీ) అధికారులకు తెలిపారు.అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పలు సందేహాలను నివృత్తి చేశారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వరంగల్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య నోడల్ ఆఫీసర్స్ ఏ. ఈ .ఆర్ వో లు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలకు పలు సూచనలు చేస్తూ ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి లిస్టు చూసుకొని గత ఎన్నికలలో పనిచేసిన వారు కొత్తగా ఎవరైనా తీసుకున్నారా తీసుకుంటే వారికి లాగిన్ పాస్వర్డు ఇవ్వాలని ఈడియం రాజ్ కుమార్ ను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో నోడల్ అధికారులు ఏఈఆర్వోలు ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలెన్స్ స్టాటిస్టికల్ టీమ్( ఎఫ్ఎస్/ ఎస్ఎస్ టీ తదితరులు పాల్గొన్నారు.




## జోడో యాత్రను అడ్డుకుంటున్న బిజెపి పట్ల

# నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఏటూరునాగారం,జనవరి 23 సూర్య మేజర్ న్యూస్: పంచాయతీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఆదేశాల మేరకు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు,జోడో యాత్ర చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేత , రాహుల్ గాంధీని బిజెపి అడ్డుకోవడం పై మండల కేంద్రంలో నిరసన ప్రదర్శనలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మంగళవారం,బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. రఘు మాట్లాడుతూ,దేశంలో అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి జీవం పోయడానికి, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు,నిర్వహిస్తున్న జోడో యాత్రను అస్సాం లో బిజెపి పార్టీ, నాయకులు, నేతలు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.మళ్ళీ ప్రధానిగా మోడీ గెలవడానికి, ఇదంతా కుట్రలో బాగమని అన్నారు.జోడో యాత్రను అడ్డుకోవడం విడ్డురం అని అన్నారు.

ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు వెంకన్న, మండల అధ్యక్షుడు రఘు,వావిలాల. నర్సింగరావు,ఆయుబ్ ఖాన్, సొసైటీ వైస్ చైర్మన్ బాలరాజు,ఇరుసవడ్ల. కిరణ్,వేణు గోపాల్, నామ. చందు, అఫ్సర్ పాషా,వావిలాల చిన్న ఎల్లయ్య,ఆయా గ్రామాల పలువురు జడ్పిటిసి లు,ఎంపీటీసీ లు,సర్పంచ్ లు,వార్డు మెంబెర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# అయోధ్య కర సేవకునికి సన్మానం

రేగొండ జనవరి 23,మేజర్ న్యూస్ సూర్య: రేగొండ మండల కేంద్రంలో తిరుమలగిరి వాస్తవ్యులు ప్రముఖ జర్నలిస్టు కటకం రాజును మంగళవారం పూర్వ ఏబీవీపీ నాయకులు సన్మానించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ పూర్వ నాయకులు మాట్లాడుతూ కటకం రాజు విద్యార్థి దశలో విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ లో ఉండి పోరాటం చేస్తూ భారత ఉక్కుమనిషి ఎల్కే అద్వానీ పిలుపు మేరకు అయోధ్య రామ మందిర వివాదంపై దేశ ప్రజలందరూ పోరాటం చేస్తున్న సందర్భంలో 1990లో పరకాల లో ఇంటర్ చదువుతూ ఏబీవీపీ జనరల్ సెక్రెటరీ గా పనిచేసారు. చిన్నతనం నుండి హిందూ భావజాలంతో పెరిగిన రాజు అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం కరసేవకుడిగా 1500 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టి ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్యకు చేరే క్రమంలో అయోధ్య దగ్గర్లో గల రైల్వే స్టేషన్ లో అప్పటి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి మూలయం సింగ్ యాదవ్ కర సేవకులను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడం జరిగింది.ఆ క్రమంలో అక్రమ అరెస్టు లో 15 రోజులు రాజు జైలు జీవితం గడిపాడు.దీంతో 32 ఏళ్ల నిరీక్షణ అనంతరం సోమవారం జరిగిన అయోధ్య బాల రాముని దివ్య భవ్య రామ మందిర నిర్మాణంతో అతని యొక్క శ్రమకు గుర్తింపు లభించిందని ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.రామ మందిరం నిర్మాణం జరగడం అందులో తను భాగస్వామి కావడం తన జీవితం పరిపూర్ణత చెందిందని రాజు ఆనందం వ్యక్తం చేశారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ వారిని అయోధ్యకు ఉచిత ప్రయాణంతో పాటు శ్రీ రామ్ లాల్ యొక్క దర్శనం చేపిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాని మోడీకి రాజు కృతజ్ఞతలు తెలిపాడు.రేగొండ మండల వాస్తవ్యులు కావడంతో రేగొండ మండల ప్రజా ప్రతినిధులు తిరుమలగిరి గ్రామస్తులు ప్రజలు వివిధ సంఘాల నాయకులు రాజుకు కృతజ్ఞత తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ నాయకులు తూర్పాటి మల్లేష్, పెండ్యాల రాజు, సామల నరేందర్, వరప్రసాద్, చల్లవిక్రమ్ తిరుమలగిరి, రేగొండ గ్రామస్తులు సుంకరి మనోహర్, దయ్యాల కుమారస్వామి, నిమ్మల విజేందర్, రెంటాల వెంకటస్వామి, పన్నాటి శ్రీనివాస్, ఆకుతోట తిరుపతి, మల్యాల కొమురయ్య, కటకం సంపత్, కట్ల



సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం



-రైతన్నలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం

-అన్నదాతల అవసరాలు తీరుస్తాం

-వ్యవసాయమార్కెట్ లో రూ5 కే భోజనం

-ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్

-వ్యవసాయమార్కెట్ లో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే



మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి23, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు.మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ లో మిర్చికొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంబించారు. అనంతరం డాక్టర్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూమహబూబాబాద్ మార్కెట్ అభివృద్ధిపై ప్రత్యేకదృష్టి సారిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ సరిపోవడం లేదని, 20ఎకరాల స్థలాన్ని కేటాయించి విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి,ప్రభుత్వంతో చర్చించి మార్కెట్ అభివృద్ధికి, విస్తరణకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉన్న మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్ కొచ్చే రైతుల కోసం ఐదురూపాయల బోజన పథకాన్ని మహబూబాబాద్ మార్కెట్ లో అందుబాటులోకి తెస్తామన్నారు.మిర్చికొనుగోలు అంశంలో వ్యాపారులు, రైతులకు సహకరించాలని, రైతుల కష్టాన్ని గుర్తించి మంచి గిట్టుబాటుధర వచ్చేవిధంగా కేవలం వ్యాపారదృక్పదంతోనే కాకుండా విశాలహృదయంతో రైతన్నలకు సహకరించాలని వ్యాపారులను కోరారు. ఈ సందర్భంగా వ్యాపారులు,రైతులు ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కత్తెర సాల విధ్యాసాగర్, జిల్లా నాయకులు యాగేందర్ రెడ్డి,మార్కెట్ అధికారులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ బడిలో షేర్ యువర్ ఫుడ్ నిర్వహణ

కేసముద్రం, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): పూజ్యశ్రీ శ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి దివ్య ఆశీస్సులతో షేర్ యువర్ ఫుడ్ కార్యక్రమం కేసముద్రం మండలంలో ప్రారంభించి జనవరి 23వ తేదీ నాటికి 25వ, మంగళవారం పురస్కరించుకుని ఉప్పరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ నందు విద్యార్థిని,విద్యార్థులకు, దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు,దత్త భక్తుల ఆధ్వర్యంలో ఉదయం పూట అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఎం.విజయశీల మాట్లాడుతూ..పేద విద్యార్థులకు అల్పాహారం అందజేయడానికి దత్త భక్తులు, వాలంటీర్లు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు,దత్త భక్తులు ఆర్.ఎం.పి వైద్యుల సంఘం మండల అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, ఉప్పల వంశీ, బి.విజయ్ కుమార్, శ్రీను,లేగల విజయభాస్కర్ రెడ్డి, ఎం .రవీందర్ ఆర్. కోటేశ్వర్లు,ఆర్. ఏకాంబరం,ఏ.సంపత్ రెడ్డి, ఎండి మహమూద్ అలీ, పి ఈ టి కొప్పుల శంకర్, బోళ్ల దురేష్,సురేష్,స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆయాలు విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించాలి



ఆత్మకూరు జనవరి 23,( సూర్య న్యూస్): అంగన్వాడి ఆయాలు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని అంగన్వాడి సిడిపిఓ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆరవ సెంటర్లో ఆయాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ ఆయాలు సెంటర్ నిర్వహణ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత విషయ పరిజ్ఞానం పైన ఆయాలకు ఆమె వివరించారు. పిల్లలకు అనుబంధ ఆహారం అందించుట వారి పెరుగుదల పైన శ్రద్ధ వహించాలన్నారు. గర్భిణీలకు పిల్లలకు బాలింతలకు అందించి అనుబంధ పోషక ఆహారం ప్రేమతో బాధ్యతగా అందించి వారి మానసిక శారీరక అభివృద్ధికి పాటుపడాలన్నారు. వయసు పైబడిన ఆయాలు వారు అందించిన సేవలు సేవలను కొనియాడి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలోసూపర్వైజర్ పద్మావతి అంగన్వాడి టీచర్లు శ్రీవిద్య,పద్మ ,దేవమ్మ, సులోచన, కరుణ ఆయాలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ యాత్రను అడ్డుకోవడం సబబు కాదు

## ప్రజాస్వామిక దేశంలో వ్యక్తి స్వేచ్ఛ హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం



బయ్యారం జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య,పట్టణ అధ్యక్షులు నాయని, శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జోడోయాత్రను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ,నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడు న్యాయపరమైన యాత్రను కొనసాగిస్తున్న క్రమంలో,అస్సాం రాష్ట్రంలోని నవాంగ్ జిల్లాలో గల శ్రీమంత శంకరదేవ జన్మస్థలమైన, బతద్ర వసత్ర సందర్శించడం కోసం వెళ్ళిన రాహుల్ గాంధీని అక్కడి ప్రభుత్వ అధికారుల చేత,అడ్డుకోవడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వారన్నారు.ఇలాంటి నిరంకుశ చర్యలు చేయడం వల్ల ప్రజాస్వామిక దేశంలో వ్యక్తి స్వేచ్ఛకు అడ్డ పడడమే అని వారన్నారు. అదేవిధంగా రాహుల్ గాంధీ భద్రత విషయంలోనే ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని ఇలాంటి చర్యల ద్వారా రాహుల్ గాంధీ మానసిక స్థైర్యాన్ని దెబ్బతీయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని వారన్నారు. ప్రజాస్వామిక దేశంలో ఇలాంటి ధోరణి సరైంది కాదని, రాహుల్ గాంధీ వెంట లక్షలాది మంది కార్యకర్తలు వారి వెంట ఉన్నారని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి,, జెగ్గతండా సర్పంచ్ బోడ రమేష్, రామచంద్రపురం సర్పంచ్ పోలెబోయిన వెంకటేశ్వర్లు,మండల మహిళ అధ్యక్షురాలు తగిర నిర్మలా రెడ్డి, జగత్రావ్ పేట సర్పంచ్ కారం బాస్కర్, సొసైటీ డైరెక్టర్లు, కేతామల్లు, బండారు మల్లయ్య,నాద్దునూరు లింగయ్య,తగిరి సత్తిరెడ్డి,పోతుగంటి సుమన్,కిసాన్ మండల అధ్యక్షులు త్. లింగయ్య, కోడి వీరన్న, గౌరారం గ్రామ శాఖ అధ్యక్షులు వట్టం సాంబశివరావ్, రామచంద్ర పురం గ్రామశాఖ అధ్యక్షులు దూదిమెట్ల మోహన్ రావ్, నాద్దునూరి లింగయ్య రావుల విష్ణు, వెంకటపతి, జెగ్గతండా గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, సూరం వెంకట్ రెడ్డి, ఉప్పలపాటి బాబురావ్, కత్తి రాధకృష్ణ,రాసామళ్ళ నాగేశ్వర్ రావ్, పగడాల శ్రీనివాస్, భద్రయ్య,పెద్దిని వెంకటేశ్వర్లు, నాగేశ్వర్ రావ్, గండు నవీన్, నల్లబోతుకృష్ణ, రచ్చ నవీన్,భూక్యా వీరన్న, భూతం ముత్తయ్య,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# రేపటి తరం ఉపాధ్యాయులకు మార్గదర్శి శ్రీనివాస్ రెడ్డి

**టీపీటీఫ్ నాయకులు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**ఘనంగా సంతాప సభ**

**శ్రీనివాస రెడ్డి మరణం**

**టీపీటీఎఫ్ సంఘానికి తీరని లోటు**

**కుటుంబంతో సమానంగా వృత్తిని ప్రేమించి**

**విప్లవాలను అభిమానించని వ్యక్తి**

**టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి**



బయ్యారం జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): బయ్యారం మండల కేంద్రం స్థానిక కాకతీయ నగర్ లో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు ముత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సంతాప సభ ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా టీపీటీఫ్ ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి మాట్లాడుతూ బయ్యారం గడ్డ విప్లవాల పురటి గడ్డ అదే గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి 13.2.1965 జగన్నాథరెడ్డి భద్రమ్మ దంపతులకు జన్మించారు. ఇంగ్లీష్ భాషలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు చదువుకొని బిఈడి పూర్తి చేసి 26.10.1998న నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లా మారుమల ఏజెన్సీ ప్రాంతంలో గుండాల మండలం ముత్తారంలో మనకు ఇష్టమైన ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి రెండున్నర దశాబ్దాలుగా ఇల్లందు, బయ్యారం మండలాల్లో లచ్చగుడం, నెహ్రూ నగర్, కొయ్యగూడెం బంజర తండలో ఆదివాసి గిరిజన, దళిత వెనుకబడిన తరగతుల పేద బిడ్డలకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించి వారి భవిష్యత్తు బంగారు బాటలు వేసిన రేపటి తరం ఉపాధ్యాయులకు మార్గదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అంతే కాదు ప్రగతిశీల భావాలతో మమేకమైనప్పుడు సమాజం నూతనత్వం సంతరించుకుంటుందని, ఆ నూతన సమాజంలో సామాజిక ఉద్యమకారులు పురుడుపోసుకొని తన చుట్టూ ఉన్న అసమానతలపై, అన్యాయాలపై పోరాటం చేయగల చైతన్యాన్ని అందిస్తాడని అలాంటి సామాజిక చైతన్యంలో నుండి పుట్టిన అత్యుత్తమ ఉపాధ్యాయుడు ప్రగతిశీల ప్రతీక కామ్రేడ్ శ్రీనివాస్ రెడ్డి సార్ అని, కుటుంబంతో సమానంగా ఉపాధ్యాయ వృత్తిని ప్రేమించి విప్లవ రాజకీయలను అభిమానించి నాటి ఏపీటీపీఎఫ్, నేటి టీపీటీఎఫ్ ప్రస్థానంలో తనవంతు పాత్రను పోషించిన టీచర్ శ్రీనివాస్ అకస్మిత మరణానికి టీపీటీఎఫ్ నాయకులు తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేస్తూ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు కొమిరె ఉప్పలయ్య,టిజు మీరా, శ్రీశైలం, శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, గోవర్ధన్, గండు లక్ష్మినారాయణ, బద్రు నాయక్, మోహన్, అలాగే వివిధ రాజకీయ పార్టీ నాయకులు, వివిధ ఉద్యోగ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

---

## ఆర్టీఐ కాటారం సబ్ డివిజన్ ఇంచార్జిగా చింతల కుమార్ యాదవ్ నియామకం

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు**



మలహర్ రావు, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక కాటారం సబ్ డివిజన్ లోని మహాదేవపూర్, మల్హర్, కాటారం,మహాముత్తారం, పలిమేల ఐదు మండలాలకు ఇంచార్జిగా మల్హర్ మండలంలోని తాడిచెర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్ ను నియమించినట్టు సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసి, నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం బలోపేతం చేయడంలో భాగంగా సమాచార హక్కు చట్ట ఉద్యమకారునిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అవినీతి నిర్మూలన, పాలన పారదర్శకత పెంచడానికి ఈ చట్టం దోహద పడుతుందన్నారు.తనను సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక కాటారం సబ్ డివిజన్ ఇంచార్జిగా నియంయించిన జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు కు కుమార్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి,హర్షం వ్యక్తం చేశారు.కాటారం సబ్ డివిజన్ లోని ఐదు మండలాల్లో సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా కుమార్ యాదవ్ తెలిపారు.

---

## జనగామ పట్టణంలోని అన్ని వార్డుల్లో

# నూతన కమిటీలు ఏర్పాటు చేయాలి

**డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి**

జనగామ ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటి సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడుతూ అన్ని వార్డులలో సామాజిక సమతుల్యత పాటించాలని, అన్ని వర్గాలకు వార్డు కమిటీ ఎన్నికలలో ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. పార్టీని క్షేత్రస్థాయి నుండి అన్ని ఎన్నికలకు సిద్ధం చేయాలని సమన్వయ కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. అలాగే పాఠశాల యాజమాన్య కమిటీలు కూడా ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు కొత్త భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని దాన్ని యాజమాన్య కమిటీల ద్వారా విద్యార్థుల నూతన భవిష్యత్తుకు దారులు వేయాలని జనగామ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ పట్టణ మాజీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించిన జనగామ పట్టణములో 30 వార్డు లకు గాను వార్డు పార్టీ కమిటిలతో పాటు, అనుబంధ సంఘలైన యువజన కాంగ్రెస్, మహిళ కాంస్, బీసీ సిల్, ఎస్సీ సెల్స్, మైనార్టీ సెల్ అన్ని చోట్ల నిర్మాణము చేయలాని నిర్ణయించిన్నారు. కమిటీల నిర్మాణము అయ్యేవరకు సమస్వయ కమిటీ సభ్యులు పార్టీ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారము సమయపాలన పాటిస్తూ ఆయా వార్డులలో ఉన్న సామాజిక వర్గాలను సమతుల్యతను పాటిస్తూ కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు లోబడి కమిటీలు పూర్తి చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్,ఆలేటి సిద్దిరాములు, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగర బోయిన మల్లేష్, 16వ వార్డు కౌన్సిలర్ గదాపాక రాంచందర్, 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంచరాపు కరుణాకర్ రెడ్డి, బోట్ల నర్సింగరావు,రంగు రవి మైనార్టీ సెల్ నాయకులు యండి అజారుద్దీన్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, జాయ మల్లేష్, మోర్తల ప్రభాకర్, బోరెల్లి సిద్దులు, చింతల సంజీవరెడ్డి, మచ్చ ప్రవీణ్, గజ్జల సంజీవరెడ్డి, నితిన్, తదితరులు పాల్గొన్నారు.



# బడి బయట పిల్లల కోసం ఓఎస్‌సి సర్వే

## క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మహేష్



టేకుమట్ల జనవరి 23 మేజర్ న్యూస్ సూర్య : బడికి రాని, చదువు మధ్యలో ఆపివేసిన పిల్లల కోసమే ఓ ఎస్ సి ( అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్స్ ) సర్వే నిర్వహించడం జరుగుతుందని క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మైదం మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామాలలో ఓ ఎస్ సి సర్వే నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడీడు పిల్లల ఉజ్జల భవిష్యత్తు తీర్చిదిద్దీ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని అమలుపరుస్తున్నాయని,ఇందులో భాగంగా బడికి రాకుండా, పాఠశాలకు వచ్చి మధ్యలో ఆపివేసిన బాల బాలికల ద్వారా ఏర్పడే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ చర్యలు చేపట్టింద ని సిఆర్పి మైదం మహేష్ పేర్కొన్నారు. ఈ యొక్క సర్వే గత డిసెంబర్ 11 నుండి జనవరి 10వ తేదీ వరకు సర్వే కొనసాగిందని, సర్వేలో భాగంగా అన్ని హాబిటేషన్లు పూర్తి కాలేదని, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ అందరూ గత నెల 28 నుంచి జనవరి ఆరవ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన దరఖాస్తులను నమోదులో విధులు నిర్వహించడం వల్ల సర్వే పూర్తి కాలేకపోయిందని, మిగిలిపోయిన క్లస్టర్ గ్రామాలలో ఈ నెల 31 వరకు సర్వే కొనసాగుతుందని



సిఆర్పి మైదం మహేష్ తెలిపారు.సర్వేలో భాగంగా బడి బయట 0–14 సంవత్సరాల బాలబాలికలను గుర్తించడం జరుగుతుందని ,కళాశాల స్థాయిలో 15 నుంచి 19 సంవత్సరాల వయసు గల విద్యార్థినీ విద్యార్థులను గుర్తించడం జరుగుతుందని ఆయన అన్నారు.గుర్తించిన విద్యార్థిని విద్యార్థుల వివరాలను ప్రబంద్ లో నమోదు చేయడం జరుగుతుందని, అందరికీ విద్య అనే నినాదం ప్రతి ఇంటికి చేరవేయడానికి సిఆర్పి ల ద్వారా బడీడు కలిగిన ప్రతి పిల్లవాడు చదువుకునే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వే నిర్వహిస్తుందని గుర్తించిన పిల్లలను పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందని 2024 - 2025 విద్యా సంవత్సరం కోసం ఈ సర్వే డిసెంబర్ నుండి ప్రారంభం అయిందని, ఈ సర్వేలో జిల్లాలో 39 మంది సీఆర్పీలు సర్వే నిర్వహిస్తున్నారని, సర్వేను సెక్టోరియల్ అధికారులు ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయు లు, పర్యవేక్షిస్తున్నారని బడికి పోని పిల్లలను ప్రబంధు పోర్టల్ నమోదు చేయాలని వారి వయసుకు తగిన తరగతిలో ప్రవేశం కల్పించడం జరుగుతుందని, బాలికలైతే కేజీబీవీలో, బాలురు అయితే అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో, స్థానిక పాఠశాలలలో, ఓపెన్ స్కూల్లో చేర్పించడం జరుగుతుందని సి ఆర్ పి మైదం మహేష్ తెలిపారు. ఓ ఎస్ సి సర్వే ద్వారా ముగ్గురిని గుర్తించడం జరిగిందని ఆయన అన్నారు.

# నేతాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

## హెచ్ఎం.బండారు నరేందర్



కేసముద్రం, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఒక్కరూ నేతాజీని స్ఫూర్తిగా తీసుకోవాలని కల్వల జడ్పీ హైస్కూల్ హెచ్ఎం.బండారు నరేందర్ అన్నారు. పరాక్రమ దివాస్ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ, జయంతి వేడుకలను మంగళవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తొలుత నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...నేతాజీ సుభాష్ చంద్రబోస్ తెలివైన చురుకైన విద్యార్థి అని,ఇండియన్ సివిల్ సర్వీసెస్ లో అత్యుత్తమ ర్యాంక్ సాధించిన అపర మేధావి అని,దేశ స్వాతంత్రం కోసం సివిల్ సర్వీసెస్ ను వదిలేసి భారత జాతీయ సంగ్రామంలో పాల్గొని ప్రాణాలర్పించిన త్యాగధనుడని,ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో దేశ సేవలో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం చీకటి వెంకట్రాం నరసయ్య,తండ సదానందం,గొట్టం రోజా రాణి ,వి.నాగేందర్ , సిహెచ్ రత్నమాల,వి. రాజేంద్ర చారి, వి.రాము, ఎ.బలరాం,బి.జ్యోతి,వి. మాధవి,ఆఫీస్ సబార్డినేట్ యు.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డిని కలిసిన సీనియర్ నాయకులు ఓర్సు బిక్షమయ్య

గూడూరు జనవరి 23 మేజర్ న్యూస్( సూర్య ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సలహాదారులుగా ఎన్నికైన మానుకోట జిల్లాకు చెందిన వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓర్స్ బిక్షపతి కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి 40 నిమిషాలు ఓర్సు బిక్షపతి తో ముచ్చటించారు. అవకాశాలు కృషి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సలహాదారుల ఎన్నికైన నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలామంది గిరిజనలు ఉన్న జిల్లా గిరిజలకు వైద్య విద్య ఉద్యోగుల అవకాశం కోసం తన వంతు కృషి చేస్తానని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తెలంగాణకి ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేస్తారని వారు తెలిపారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి కలిసి మహబూబాబాద్ జిల్లా గురించి ప్రత్యేకంగా విద్యా వైద్య అన్ని రంగాలలో జిల్లా అభివృద్ధి కృషి కృషి చేస్తానని ఆమె ఇవ్వడం జరిగింది

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం నేరం

## లింగ వివక్షత లేకుండా అందరూ బాధ్యతగా ప్రవర్తించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ



వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం నేరమని, లింగ వివక్షత లేకుండా అందరూ బాధ్యతగా ప్రవర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. మంగళవారం వర్ధన్నపేట మండలం డిసి తండా గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భాధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక చట్టం,సేవలపైన డాక్టర్ కే వెంకటరమణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శారద వరంగల్ అధ్యక్షతలో సమావేశము నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కే వెంకటరమణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమే స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షత ఉండకూడదు దని నిజానికి పురుషులకంటే స్త్రీ ఏ విషయంలోనూ తక్కువ కాదని, అన్ని రంగాలలో స్త్రీ పురుషులతో పోటీ పడుతున్నారని, మన సమాజంలో ఆడ శిశువుల పట్ల ఆదరణ సరిగా ఉండడం లేదు పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాలలో ప్రైవేటు ఆసుపత్రుల వారు గర్భస్రావానికి పాల్పడుతున్నారని తెలిపారు. చట్టపరిధిలో ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు అనవసరంగా చేసి గర్భములో ఉన్న శిశువు ఆడ మగ అని తెలిపినట్లైతే వారి పైన చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామని వారిని ప్రకారము శిక్షిస్తామని వారి సర్టిఫికెట్ను రద్దుచేసి జైలుకు పంపవలసినదిగా చర్యలు ఉంటాయని తెలిపినారు.ఎవరైనా మొదటిసారి చట్టమును ఉల్లంఘిస్తే మూడు సంవత్సరాల జైలు, 10000 రూపాయల జరిమానా రెండవసారి చట్టమును ఉల్లంఘిస్తే ఐదు సంవత్సరాల జైలు మరి 50 వేల రూపాయల జరినామా విధిస్తామని తెలిపినారు.జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శారద మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గర్భిణీ స్త్రీ యొక్క ఆరోగ్య స్థితిని, ఆమె గర్భస్థితిని నిరంతరము పర్యవేక్షించి ఎలాంటి అనవసరమైన అబార్షన్లు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎవరైనా అనవసరమైన గర్భస్రావాలు చేసుకున్నట్లయితే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు తెలిపి వారి పైన చర్యలు తీసుకోవడానికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలోఅభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరిశరాములు డాక్టర్ గోపాలరావు డిప్యూటీ డిఎంహెచ్ఓ వర్ధన్నపేట ,సిడిపిఓ శ్రీదేవి , డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డి పి హెచ్ ఎన్ ఓ శ్రీమతి జ్ఞానసుందరి, ఆరోగ్య పర్యవేక్షకులు అంగన్వాడీ పర్యవేక్షకులు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ ఎంతో కీలకమైనది

## తప్పిదాలు చేస్తే జీవితం వ్యర్థమవుతుంది

## నల్సార్‌లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవ రావు



దేవరుప్పుల జనవరి 23 (మేజర్ న్యూస్ సూర్య): భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నల్సార్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవ రావు అన్నారు. మంగళవారం దేవరుప్పుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం అనే అంశంపై విస్తరణ ఉపన్యాసం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవ రావు మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్స్ పై అవగాహన కలిగి ఉండాలని చట్టాలపై అవగాహనతో పాటు నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని ఏమాత్రం తప్పిదాలు చేసిన జీవితం వ్యర్థమవుతుందన్నారు. ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ విధించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. విద్యార్థులు న్యాయ శాస్త్రం అభ్యసించే దిశగా ప్రయత్నించాలన్నారు. వారికి తన సహకారం ఉంటుందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ రాబోవు ప్రభాకర్ ఆధ్వర్యంలో అధ్యాపకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాధిక చైతన్య హరిత కుమారి రహీమూన్నీసా రవీందర్ శశిధర్ భవానీ ఉదయ్ కుమార్ మహేష్ శ్రీనివాస్ ఆదర్శ వెంకన్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న ఎంపీపీ



రాయపర్తి మేజర్ న్యూస్ సూర్య జనవరి 23: మండలంలోని కాట్రపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య తండ్రి బోనగిరి సోమయ్య ఇటీవల మరణించగా వారి దశదినకర్మలో ఎంపీపీ జనగుణమి రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి,వారికి కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామనిభరోసాని ఇచ్చారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఉండాటి సతీష్, మండల కో ఆప్షన్ నెంబర్ఆశ్రఫ్ పాషా, పార్టీ యూత్ నాయకులు మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్ర

# ప్రజా స్పందన తట్టుకోలేకపోతున్నా బీజేపీ నాయకులు

**రాహుల్ గాంధీ అస్సాం సోనిత్ పూర్ జిల్లాలోని జోడో యాత్రలో బీజేపీ గుండాల తీరు అప్రజాస్వామికం**

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే బీజేపీ లక్ష్యం**

**రాహుల్ గాంధీ ప్రజల మనసును గెలుచుకున్నారు,**

**భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ**

**కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య**



ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 23 (మేజర్ న్యూస్): రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రకు ప్రజల నుండి వచ్చిన స్పందన చూసి బిజెపి నేతలు తట్టుకోలేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పై బీజేపీ గుండాల తీరును ఖండిస్తూ మంగళవారం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిధిగా మంత్రి సీతక్క తనయుడు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ న్యాయ్ జోడో యాత్రలో భాగంగా అస్సాంలోని సొనిత్ పూర్ జిల్లాలో బీజేపీ గుండాలు రాహుల్ గాంధీ పై గుండాయిజం చేయడం అప్రజాస్వామికం అని బీజేపీ నాయకుల తీరును ఖండించారు. రాహుల్ గాంధీ భారతదేశాన్ని ఒక తాటి మీదకు తీసుకురావడానికి భారత్ న్యాయ్ జోడో యాత్ర ద్వారా ప్రజల దగ్గరకు వెళ్తూ, భారత దేశంలోని ప్రతి ప్రాంతం యొక్క సమస్యలను తెలుసుకుంటూ అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకుని వారి సమస్యలపై తన గళం విప్పుతున్న రాహుల్ గాంధీకి ప్రజల నుండి వస్తున్న విశేష స్పందనను చూసి ఓర్వలేని బీజేపీ నాయకులు రాహుల్ పై గుండాయిజం చేయడం నిజంగా దారుణమని అన్నారు. భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో జైలు జీవితం గడిపిన చరిత్ర రాహుల్ గాంధీ తాత జవహర్ లాల్ నెహ్రూకి ఉందని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన, మన తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన అది గాంధీల కుటుంబం యొక్క త్యాగాలు, మానవతా దృక్పథం మాత్రమే అని అన్నారు. రాహుల్ గాంధీ యాత్రకు ప్రజల్లో వస్తున్న స్పందన చూసి ఓర్వలేని బీజేపీ నాయకులు కావాలని రాహుల్ గాంధీపై దాడికి యత్నిస్తున్నారని అన్నారు. బీజేపీ పార్టీలో రాజకీయ నాయకులు ఉన్నారా లేక రౌడీలు ఉన్నారా అర్ధం కావట్లేదని, రాహుల్ ప్రధాన మంత్రి అయ్యే అవకాశం ఉన్న తృణప్రాయంగా వదులుకుని ప్రజల కష్టాల గురించి తెలుసుకుంటూ, మతం మత్తులో విధ్వంసం సృష్టిస్తున్న బీజేపీ నాయకుల విశ్వరూపం బయటికి వెలికితీసి, మతోన్మాద వ్యక్తుల నుండి దేశాన్ని కాపాడడానికి కాలినడకతో బీజేపీ పార్టీ మోసాలను ఎండగడుతూ యాత్ర చేస్తున్నారని అన్నారు. ప్రతి ఏడాది 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి 2014 లో ప్రధాన మంత్రి అయిన మోడీ గత పదేండ్ల నుండి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు. సాధారణ మనిషి బ్రతకడానికి వీలు లేకుండా పెట్రోలు, డీజిల్, ధరలు పెంచడం, నిత్యావసరాల ధరలు పెంచడం, జిఎస్టి ద్వారా సామాన్యుడి నడ్డి విరిచింది బీజేపీ ప్రభుత్వం అని అన్నారు. రాహుల్ గాంధీ భారత దేశ సంపదను అదాని, అంబానీ లాంటి పెద్ద పారిశ్రామిక వేత్తలకు దోచిపెట్టడాన్ని ప్రశ్నించినందుకు బీజేపీ నాయకులు ఓర్చుకోలేక దాడులు చేయాలని యత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికీ అయిన బీజేపీ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే దాడికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి వారికి చట్టరీత్యా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాహుల్ గారిపై దాడికి యత్నించిన వారిని వెంటనే అరెస్టు చేయకపోతే దేశం అంతటా న్యాయ పోరాటాలకు రోడ్లపై దిగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు చాంద్ పాష, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట నల్లెల భరత్, యూత్ జిల్లా జనరల్ సెక్రెటరీ రేవంత్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మారం సుమన్ రెడ్డి, నియోజక వర్గ అధికార ప్రతినిధి అంగోత్ వంశీ కృష్ణ, పట్టణ అధికార ప్రతినిధి గుంటోజు నిరంజన చారి, యూత్ జిల్లా కోషాదికారి అన్వేష్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ రాజు, చందు, నేపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజి జయంతి



కేసముద్రం, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళవారం భారత స్వాతంత్ర్య పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. అహింస ద్వారా స్వాతంత్రాన్ని సంపాదించలేమని హింసా మార్గం ద్వారానే స్వాతంత్రాన్ని సంపాదించవచ్చునని నమ్మిన వ్యక్తుల్లో నేతాజీ ఒకరిని అన్నారు. బ్రిటిష్ వారిని తరిమి కొట్టడానికి ఆజాద్ హింద్ ఫౌజ్ అనే ఆర్మీ సంస్థను స్థాపించాడన్నారు.1945 లో తైపిలో జరిగిన విమాన ప్రమాదంలో సుభాష్ చంద్రబోస్ మరణించినట్లు భావిస్తున్నారన్నారు. నేతాజీ అదృశ్యంపై నేటికీ వివాదం కొనసాగుతూనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన రైతు ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

**చెలరేగిన మంటలు**

**రూ.9 లక్షల విలువైన వెండి,బంగారు ఆభరణాలు,నగదు,వరి ధాన్యం, గృహోపకరణాలు దగ్ధం**

**బోరున విలపిస్తున్న బాధిత రైతు**

**ఆదుకోవాలని వినతి**





కేసముద్రం,జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి రూ.9 లక్షల విలువైన బంగారు వెండి ఆభరణాలు, నగదు, వరి ధాన్యం,గృహోపకరణాలతో పాటు ఇతర వస్తువులు దగ్ధమైన సంఘటన సోమవారం రాత్రి కేసముద్రం మండలం, ధర్మారం తండ గ్రామపంచాయతీ పరిధిలోని వెంక్య తండాలోని కున్సోత్ బాబు అనే గిరిజన రైతు ఇంటిలో చోటుచేసుకుంది. బాధితుడు కున్సోత్ బాబు తెలిపిన వివరాల ప్రకారం... అయోధ్యలోని బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా సోమవారం సాయంత్రం వెంక్య తండాలో అన్నదానం కార్యక్రమం నిర్వహించగా, తమ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులందరూ కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. ఇంటిలో ఎవరు లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంటిలోని గృహపరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయని, తమ ఇంటి నుండి పొగ వస్తుండగా గమనించిన కొంత మంది వ్యక్తులు తమకు సమాచారం అందించగా వెంటనే ఇంటికి చేరుకొని పరిశీలించగా అప్పటికే ఇంటిలోని వస్తువులు మొత్తం దగ్ధమైనట్లు బాబు రోధిస్తూ తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల రూ.2 లక్షల నగదు, కంప్యూటర్ సిస్టం,జిరాక్స్ ప్రింటర్ మిషన్,20 గ్రాముల బంగారం,400 గ్రాముల వెండి, డ్రెస్సింగ్ టేబుల్ ,రెఫ్రిజిరేటర్, బీరువా, 3 క్వింటాళ్ల వరి ధాన్యం,రూ.1.50 లక్షల విలువైన వస్త్రాలు, వంట పాత్రలు ఇతర వస్తువు సామాగ్రితో కలిపి సుమారు రూ.9 లక్షల నష్టం వాటిల్లినట్లు బాబు తెలిపారు. దీంతోపాటు తన కుమారుడి 10 వ తరగతి మెమో, ఐటిఐ పాస్ సర్టిఫికెట్,అప్రెంటిస్ సర్టిఫికెట్ సైతం కాలి బూడిద అయ్యాయని బాధిత రైతు బాబు బోరున విలపించారు. ఆర్థిక సహాయం అందజేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత రైతు బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాగా విషయం తెలుసుకున్న రెవెన్యూ ఇన్స్ పెక్టర్ బాబు, గ్రామ సర్పంచ్ కున్సోత్ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ముఖేష్ తో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించి సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. కాగా బాధిత గిరిజన రైతు కున్సోత్ బాబు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవా లని గ్రామ సర్పంచ్ వెంకన్న తోపాటు పలువురు తండావాసులు ప్రభుత్వాన్ని ,సంబంధిత అధికారులను కోరారు.

# సేవాగుణం శంకర్ నాయక్ సహజగుణం

**విద్యార్థిదశ నుండే సాటి మనిషికి సహాయం చేయాలనే తపన**

**మహబూబాబాద్ ఎమ్మెల్యేగా ఆయన చేసిన అభివృద్ధి ఓ..చరిత్ర**

**మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కి ఘనంగా సన్మానించిన న్యూ జెర్సీ ఎన్ఆర్ఐ తెలంగాణ సంఘం**




మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 25,మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థిదశ నుండే సాటి మనిషికి సహాయం చేయాలనే గొప్ప తపన తోనే రాజకీయాల్లో రాణించేవిధంగా, ఎమ్మెల్యేగా మలిచిందని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ను స్నేహితులు అభినందనలతో ముంచెత్తారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ను న్యూజెర్సీ ఎన్ఆర్ఐ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.సుమారు పది సంవత్స రాలు మహబూబాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యేగా నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచిన ఘనత శంకర్ నాయక్ దే అన్నారు. ఈ కార్య క్రమంలో జై శ్రీమన్నారాయణ గ్రూప్ చైర్మన్ తోట రవీంద్ర , జికెటీవీ ప్రొప్ర యిటర్ రంజిత్ , పింగ్లే భవన్ భగవాన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,చీమలదిన్నె శ్రీధర్ , బుచ్చిబాబు మొగుళ్ళ , ధ్రువచౌదరి, తెలంగాణ ఎన్ఆర్ఐలు, ఆర్ఈసి పూర్వవి ద్యార్థులు పాల్గొన్నారు.శంకర్ నాయక్ చిన్న నాటి స్నేహితుడు భగవాన్ మాట్లాడు తూ శంకర్ నాయక్ తొమ్మిదవ తరగతి లోనే నేషనల్ స్పోర్ట్స్ అండ్ గైడ్స్ లో రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డి చేతులమీదుగా అవార్డు తీసుకున్నారని గుర్తు చేశారు. ఆర్ఈసి పూర్వవిద్యార్థి విజయ్ మాట్లాడుతూ శంకరన్న కళాశాల విద్యార్థిగా ఉన్నప్పుడే పేద విద్యార్థులకు అండగా ఉండేవారని తెలిపారు.మొగుళ్ళబుచ్చి బాబు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా సాధన కోసం శంకర్ నాయక్ కృషి మరువలేనిదని,ఇంజనీరింగ్ రెసిడెన్షియల్ కాలేజీ,మెడికల్ నర్సింగ్,హార్టికల్చర్ కళాశాలలు,రెసిడెన్షియల్ స్కూల్స్ తెచ్చారని కొనియాడారు.అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రేమాను రాగాలతో నిర్వహించిన అందరు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఆశ కంటే ఆశయం గొప్పగా ఉండాలని తాను నమ్ముతానని,అందుకే వెనుకబడిన ప్రాంతమైన మానుకోటలో విద్య వ్యవస్థను బలోపేతం చేయాలనే ఆశయంతో పనిచేశానన్నారు. మానుకోట ముంగిటలోకే అన్ని విద్యాసంస్థలను తెచ్చిపెట్టానని,పేద,మధ్యతరగతి ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనారిటీ పిల్లలు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదుగాలన్నదే ఆలోచనగా పనిచేసానన్నారు. ఇన్ని దశాబ్దాలు గడిచిన నన్ను మరిచిపోని మీ స్నేహానికి, పాత మిత్రులతోపాటు, తనకోసం వచ్చిన నూతన మిత్రుల ప్రేమను, అభిమానాన్ని ఎప్పుడూ మరిచిపోనని మాజీఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు.

# ఆడపిల్లలకు వారి హక్కుల గురించి తెలపాలి




వరంగల్ లీగల్ జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): ఆడపిల్లలకు వారి హక్కుల గురించి తెలపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని హనుమకొండ జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి జాబిశెట్టి ఉపేందర్ రావు అన్నారు.

## న్యాయమూర్తి జే. ఉపేందర్ రావు

జిల్లా న్యాయ సేవా సంస్థ భవనంలో న్యాయమూర్తి జె ఉపేందర్ రావ్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సును మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాలికల హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా బుధవారం జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. బాలికలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించడానికి, లింగ వివక్షను రూపుమాపడానికి, మహిళా సాధికారత అనేవి బాలికల దినోత్సవం లక్ష్యాలుగా పేర్కొన్నారు. అమ్మాయిల పట్ల వివక్షకు తావు లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేసినప్పుడే, ఆడ మగ మధ్య వ్యత్యాసాలు తొలగిపోతాయన్నారు. ఆడపిల్లలను ప్రోత్సహించడంతోపాటు, బాలిక హక్కుల కోసం ప్రతి ఒక్కరూ తమవంతుగా సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాఠశాలల్లో ఆడపిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నాల్సా (బాధితుల పరిహార పథకం) గురించి వివరించారు. కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలన్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై.శ్యామ్ సుందర్, ఈ.ఆనంద్ మోహన్, ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ డి.శ్రీకాంత్, డి.డబ్ల్యు.ఓ. కె.మధురిమ, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

**మిషన్ శక్తి ఇంచార్జీ కో కోఆర్డినేటర్ జి అనుష**

**బాలల సంరక్షణ అధికారి జి రాజ కొమురయ్య**



టేకుమట్ల జనవరి 23 మేజర్ న్యూస్: ప్రస్తుతం నెలకొన్న పోటీ ప్రపంచంలో బాలికలు అన్ని రంగాల పై అవగాహన పెంచుకొని, బలమైన శక్తిగా ఎదిగి అన్ని రంగాలలో రాణించాలని మిషన్ శక్తి ఇన్చార్జ్ కోఆర్డినేటర్ జి అనుష, బాలల సంరక్షణ అధికారి జి రాజ కొమురయ్య అన్నారు.ఈ నెల 24( నేడు)న జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలోజిల్లా మహిళ సాధికారిక కేంద్రం మంగళవారం టేకుమట్ల కేజీబీవీ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాలలో జిల్లా మహిళా సాధికారత ఇన్చార్జ్ కోఆర్డినేటర్ అనూష మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బేటి బచావో బేటి పడావో నినాదంతో జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటున్నామని బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతపై ప్రజలకు అవగాహనను పెంపొందించి, బాలికలకు చట్టపరమైన హక్కులను, నాణ్యమైన విద్య, వైద్యం, పోషకాహారాన్ని అందించి వారిని బాల్య వివాహాలు, బలవంతపు వెట్టి చాకిరి వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడే పటిష్టమైన యంత్రాంగంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. కొందరు తల్లిదండ్రులు ఇప్పటికీ తమ పిల్లలకు బాల్య వివాహాలు జరుపుతున్నారని, అది ఎంత మాత్రం సరియైనది కాదని, చట్ట రీత్యా నేరమని అన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా బాలికలకు వివాహం చేయరాదని ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాలను గూర్చి వివరించారు. సమాజంలో బాలికలకు బాలురతో పాటు సమాన అవకాశాలు అందించి వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తేనే సమాజం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బాలల సంరక్షణ అధికారి రాజ కొమురయ్య అన్నారు. బాలిక దినోత్సవం సందర్భంగా అన్ని కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో బాలికలకు వివిధ చట్టాలు, బాలల హక్కులు,వ్యక్తిత్వ వికాసం, బాలికలలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న, డిసిపియు కౌన్సిలర్ శైలజ, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ బి మమత అకౌంటెంట్ సురేష్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ ఓటర్ల దినోత్సవం**

# ఘనంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ డేవిడ్**



మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ ఓటర్ల దినోత్సవం జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లో పరిధిలో ఘనంగా నిర్వహించా లని అద నపు కలెక్టర్ డేవిడ్ బి ఎల్ ఓ లను ఆదేశిం చారు. మంగళవారం ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అధికారులు ఎన్నికల విభాగం అధికారులతో జాతీయ ఓటర్ల దినోత్సవం పై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించు చుకొని బి ఎల్ వో లు పోలింగ్ కేంద్రం వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఓటర్లు తప్పనిసరిగా పాల్గొని ఓటు హక్కు విశిష్టతను తెలియజేయాలన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత పై విస్తృత ప్రచారం చేస్తూ యువతను పాల్గొనేలా చేయాలన్నారు ఈ సమావేశంలో ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువత నేతాజీని ఆదర్శంగా తీసుకోవాలి



సంగెం జనవరి 23 ( మేజర్ న్యూస్ సూర్య): నేతాజి సుభాష్ చంద్రబోస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని మొండ్రాయి సర్పంచ్ గూడ కుమారస్వామి అన్నారు.గ్రామపంచాయతీ ఆవరణ లో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి మంగళవారం స్థానిక సర్పంచ్ గూడ కుమార్ స్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమారస్వామి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సైన్యాన్ని గడగడ లాడించారని తెలిపారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి యువతలో చైతన్యాన్ని తీసుకు వచ్చారని కొనియాడారు. నేతాజీ చేసిన సేవల ద్వారా ప్రతి ఒక్కరి హృదయాల్లో చిర స్మరణీయ స్థానం సంపాదించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అనుమల కుమారస్వామి, మడత కేశవులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికి యాకయ్య, నాయకులు వేల్పుల కుమారస్వామి ,పరికి యాకయ్య , పాక శ్రీనివాస్, చెవ్వ బాలకృష్ణ, గూడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గంట రవి కుమార్‌ను సన్మానించిన డాక్టర్ సంతోష్ కుమార్



పరకాల, జనవరి 23, సూర్య న్యూస్: భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గంట రవి కుమార్ మంగళవారం జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, పరకాల ప్రముఖ వైద్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొని శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరకాల బిజేపి నియోజకవర్గ బిజేపి నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా అరకొండ రాజయ్య



టేకుమట్ల జనవరి 23 మేజర్లు సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా అరకొండ రాజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులుగా నేరెళ్ల రామకృష్ణ గౌడ్,అధ్యక్షులుగా అరకొండ రాజయ్య, పార్నంది రాములు,మాడుగుల వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా గాదం దామోదర్, సహాయ కార్యదర్శి కోండ్ర సారయ్య, కార్యదర్శి కనుమరుగుల కొమురయ్య, ముఖ్య సలహాదారులుగా మచ్చ సారయ్య, కార్యవర్గ సభ్యులుగా సమ్మెట ఐలయ్య, అరకొండ రాకేష్, మచ్చ పోచయ్య, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏ వై ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబటి రోజు సంఘం జిల్లా అధ్యక్షులు పుల్ల ప్రేమ్ సాగర్, జన్న యుగంధర్ , జోగుల రాజు, అంబేద్కర్ వాదులు ఎలుకటి రాజయ్య, అంబాల రమేష్, మారపల్లి కొమురయ్య, అంబాల సారయ్య,అరకొండ పోశాలు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో గీత కార్మికులకు

# మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలి

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ గౌడ్**

**గీత కార్మికుల సమస్యలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఎమ్మెల్యే మురళి నాయక్ సతీమణి ఉమ**




కేసముద్రం, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో గీత కార్మికుల హామీలను అమలు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో లక్ష్మీ సాయి గార్డెన్ లో కేజికేఎస్ ఆధ్వర్యం లో మంగళవారం నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనం, కేజీకెఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ లో భాగంగా ముఖ్య అతిథులుగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ గౌడ్, మహబూబాబాద్ శాసన సభ్యులు మురళి నాయక్ సతీమణి భూక్య ఉమ,మాజీ ఎంఎల్సీ గండు సావిత్రమ్మ, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ,జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న , మండల అధ్యక్ష, కార్యదర్శులు బబ్బూరి ఉప్పలయ్య, మోడెం వెంకటేశ్వర్లు లు పాల్గొన్నారు.రాష్ట్రము నకు సరిపడా 5000 క్యాలెండర్ లను గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముద్రించి,ప్రతి గ్రామ గ్రామాన పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయడం తో సమ్మి గౌడ్ ను కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ అభినందించారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం వి రమణ మాట్లాడుతూ.. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు రూ.10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలని,మెడికల్ బోర్డు విదానం తొలగించాలని,వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగినా వర్తింప జేయాలని,బెల్టు షాపులను పూర్తిగా నిషేదించాలని, కల్లులోని పోషకాలను, ఔషద గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు.గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా రూ.4వేలు ఇవ్వాలని,కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగ పడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, ఎజెన్సి ఏరియాలో కల్లుగీత సొసైటీలను పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అక్కడి గీత కార్మికులకు వర్తింప చేయాలని,రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి రూ. 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పొరేషన్ ను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.ఎమ్మెల్యే మురళి నాయక్ సతీమణి ఉమ మాట్లాడుతూ..గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, గీతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్ మాట్లాడుతూ.. నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నెలకొల్పాలని, గౌడ యువతీ,యువకుల కు ఉపాది కల్పించాలని,తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకరావాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని,మెమో నెం. 3347 /డి/2023 ప్రకారం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలన్నారు.జిల్లా ,మండల అధ్యక్షులు యమగాని వెంకన్న, ఉప్పలయ్య మాట్లాడుతూ ప్రతి సొసైటీకి చెట్ల పెంచడానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలని లేదా కొనివ్వాలని, టిడిపి ప్రభుత్వం హయాంలో ఇచ్చిన 439 సొసైటీల భూములకు పెన్సింగ్ చేయించాలని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ మాట్లాడుతూ తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలని, కల్లుగీత కార్పోరేషన్ నుండి వృత్తిలో చనిపోయిన వారి కుటుంబాలకు ఇస్తున్న తక్షణ సహాయం పెంచాలన్నారు. దహన సంస్కారాల కొరకు రూ.50 వేలు, గాయాలైన వారికి వైద్య ఖర్చుల కొరకు రూ.25 వేలు అందజేయాలని అన్నారు. అనంతరం అందరి సమక్షంలో కల్లు గీత కార్మిక సంఘం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న ,గంధసిరి స్వరూప సోమన్న ,కదిర స్రవంతి ప్రకాష్, సమ్మెట వెంకన్న , గోపా మండల అధ్యక్షులు కూటికంటి మధు, పిఎసిఎస్ మాజీ చైర్మన్లు బండారు వెంకన్న,గడ్డం యాకమూర్తి, గోపా జిల్లా సలహదారులు మోడెం రవీందర్,గోపా జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాకంతం గౌడ్, చీకటి వేలాద్రి, మాజీ సర్పంచులు బండారు గోపమ్మ దయాకర్,గందసరి వెంకన్న, మాచర్ల ప్రసాద్, వీరితోపాటు అన్ని గ్రామాల సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణంపై రాజకీయమా

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్: శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం పై రాజకీయాలు చేయడం సరైనది కాదని భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని మంజూరు నగర్ లో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం పై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు రాజకీయం చేయడం తగదని అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణాన్ని రూ. 14 కోట్ల నిధుల అంచనా తో ప్రారంభిం చామని, కానీ ఇప్పటివరకు ఖర్చు చేసింది కేవలం రూ. 7.80 కోట్లు మాత్రమే నన్నారు. వీటిలో స్వచ్ఛందంగా చందాల రూపంలో దాతల నుండి వచ్చినవి కేవలం 97 లక్షల రూపాయలు మాత్రమేనని, ప్రభుత్వంలోని డిఎంఎఫ్ టి నిధుల నుండి రూ. 1.50 కోట్లు మాత్రమేనన్నారు. కానీ ఇప్పటివరకు ఖర్చు అయినవి మాత్రం రూ. 7.80 కోట్లన్నారు. వీటిలో సివిల్ పనులు, ఫౌండేషన్ కు రూ. 3 కోట్లు, కృష్ణ శ్రీల శిలకు రూ. 4. 80 కోట్ల ఖర్చుయినట్లు తెలిపారు. ఈ రూ. 7. 80 కోట్ల ఖర్చులో దాతలు చందా రూపంలో ఇచ్చినవి రూ. 97 లక్షలు, డి ఎం ఎస్ టి నిధులు నుండి వచ్చినవి రూ. 1. 50 కోట్లు మాత్రమేనని, మిగతా రూ. 5.33 కోట్లు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సొంతంగా ఖర్చు చేశాడన్నారు. గుడి నిర్మాణం పూర్తి కావాలంటే ఇంకా రూ. 6 నుండి 7 కోట్లు ఖర్చు అవుతాయని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సొంత ట్రస్ట్ జి ఎం ఆర్ ఎం పేరు మీద ఆలయాన్ని రిజిస్ట్రేషన్ చేయించాడని మాట్లాడడం బాధాకరమని, ఒక ఉన్నత స్థాయిలో ఉన్న ఎమ్మెల్యే తెలిసి తెలియకుండా మాట్లాడడం సరైంది కాదని, మంజూరు నగర్ లో నిర్మిస్తున్న శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. అధికారంలో ఉన్నంత మాత్రాన తనకు తోచిన విధంగా మాట్లాడడం బాధాకరమని, ఉన్నత స్థానంలో ఉన్న ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పై నిరాధారమైన ఆరోపణ చేయడం సమంజసం కాదన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిజ ,నిజాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. భూకబ్జాదారుడు, ఓ రౌడీ షీటర్ నాగవేల్లి రాజలింగమూర్తి తో తమకు ఎలాంటి సంబంధాలు లేవని, నాగవెల్లి రాజలింగమూర్తి తమ కాంగ్రెస్ కార్యకర్త కాదని, కాంగ్రెస్ నాయకులు అంటున్నారని. జిల్లా కేంద్రంలో ని 268 సర్వే నెంబర్ లో 27 గుంటల భూమిని కబ్జా చేసాడని. విషయం తెలుసుకున్న అప్పటి తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ అది అక్రమ నిర్మాణమని ఆ భూమిని పూర్తిగా రద్దు చేయడం జరిగిందన్నారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి, మున్సిపాలిటీకి నిధులు సమకూర్చేందుకు ఉపయోగపడాలి, కానీ ఓ రౌడీ షీటర్ నాగవెల్లి రాజలింగమూర్తి విలువైన 27 గుంటల భూమిని కబ్జా చేస్తే అధికారంలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సంబం ధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో భూపాలపల్లి మున్సిపల్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రౌడీ షీటర్ నాగవెల్లి రాజలింగమూర్తి కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలతోనే ప్రభుత్వ భూమిని కబ్జా చేసి తన సొంత పనులను యదేచ్ఛగా వాడుకుంటున్నారని ఇప్పటికైనా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సంబంధిత అధికారులు రౌడీషీటర్ రాజలింగమూర్తి పై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, భూపాలపల్లి ఎంపీపీ ముందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, భూపాలపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు బద్ది సమ్మయ్య, ఎడ్ల మౌనిక శ్రీనివాస్, మంగళపల్లి తిరుపతి, ఆకుదారి మమతా రాయమల్లు, ముంజంపల్లి మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రియ శిష్యుడు

**ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్**

**శబరిమల అయ్యప్ప స్వామి ప్రసాదం అరవన్న పాయసం కంకణం**





ఇనుగుర్తి జనవరి 23 మేజర్ న్యూస్( సూర్య):కేసముద్రం మండలం అర్పణపెల్లి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డిని ముఖ్యమంత్రి సలహాదారునిగా నియమిస్తూ ప్రభుత్వ ముచఖ్య కార్యదర్శి శాంతి కుమారి,జీవో విడుదల చేయడం పట్ల ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రోజున ఉదయం హైదరాబాదులో తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల శబరి అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని వచ్చిన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ముఖ్య అనుచరుడు ప్రియ శిష్యుడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్ శబరిమల అయ్యప్ప స్వామివారి ప్రసాదం ఇచ్చి కంకణ కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్,ముఖ్య నాయకులు, తదితరులు ఉన్నారు.